



# అనంత ప్రభ

తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5

సోమవారం 28 ఏప్రిల్ 2025

# ఆర్ డి టి సేవలకు బ్రేకులొద్దు..
# ఫెరా పునరుద్ధరణే ముద్దు

ఉరవకొండ, ఏప్రిల్ 27 ( అనంత ప్రభ)

కూటమి ప్రభుత్వం0 ఆర్ డి టి సేవలకు బ్రేకు లేయోద్దంటూ అలాగే ఫెరా చట్టాన్ని పునరుద్ధరించాలన్ని అభివృద్ధి కామకులు బిజెపి మాజీ తాలూకా యువ మోర్చా అధ్యక్షులు, జిల్లా భారతీయ మజ్దూర్ సంఘ్ ఉ పాధ్యక్షులు, ఆర్ డి టి మాజీ ప్రధానోపాధ్యాయులు మాలపాటి శ్రీనివాసులు, జై కిసాన్ ఫౌండర్ నాగమల్లి ఓబులేశు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.

ఆర్ డి టి సేవా సంస్థప్రభుత్వ సేవలకు ధీటుగా సేవలందిస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం మంచిని స్వాగతించాలన్నారు. అనంతపురం కరువు జిల్లాలో స్థాపించి జిల్లా ఆమూలాగ్రం ఎస్సీ,ఎస్టీ,బడుగు బలహీన వర్గాలకు విద్యా, వైద్య సేవలు అందించిన ఘనత ఆర్ డి టి కే దక్కుతుందన్నారు.

గ్రామాల్లో పేదరిక నిర్మూలనకు నడుం బిగించిందన్నారు. విద్యా బోధనకు అవసరమైన పాఠశాలలో నిర్మించి, తద్వారా ఎంతోమందిని తీర్చిదిద్దిన ఘన కీర్తి ఆర్డిటిదే అనివారు కొనియాడారు.

వైద్యం కోసం ఆసుపత్రులు నిర్మించి తద్వారా పేదలకు రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందిస్తోందని గుర్తు చేశారు.

ప్రభుత్వం నిర్మించలేని ఎన్నో ఇళ్లను నిర్మించి నివాసాలు కల్పించారన్నారు.

ఆర్డిటి స్కూల్స్ పాటు కార్పొరేట్ స్థాయిలో విద్య అభ్యాసకులకు కార్పొరేట్ చదువులకయ్య ఖర్చులు భరించింది ఎవరని అడిగితే ఆర్డిటిని అని టక్కువమని సమాధానం చెబుతారని గుర్తు చేశారు.

రైతులు రైతు కూలీల అవసరాల కోసం భూసార పరిరక్షణ కుంటకట్టలు ఏర్పాటు, ఊట చెరువులు తవ్వించి తద్వారా అభివృద్ధి బాటలు వేసిన సంస్థ ఆర్డిటి.

సేవే ధ్యేయంగా పనిచేసింది. నిరుద్యోగం తాండవిస్తున్న జిల్లాలో ప్రభుత్వం చేయలేని ఎన్నో పనులను నిరుద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించింది. ఎందరో యువకులకు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి అన్ని వర్గాల ప్రజలకు బాసటగా నిలిచింది నిలుస్తోంది. జిల్లా ప్రజల గుండెల్లో శాశ్వతముద్ర వే-సుకుంది. తన సేవా పరంపర ఇతర జిల్లాలకు సైతం విస్తరించింది. ఏ పార్టీకి వత్తాసుపలకకుండా రాజకీయాలకు అతీతంగా ఎస్సీ ఎస్టీ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్న ఆర్ డి టి సంస్థకు కూటమి ప్రభుత్వం ముగుదాడు వేయ సంకల్పించుట సరైన చర్య కాదని ధ్వజ మెత్తారు.

విన్సెంట్ ఫెర్రర్, ఆయన సతీమణి శ్రీమతి అన్ని ఫెర్రర్ దంపతులు అనంత ఆది దంపతులుగా అభివర్ణించారు.



విదేశాల నుంచి వచ్చే నిధుల దుర్వినియోగ పరిచిన దాఖలాలు మచ్చుకైనా లేవు:. మరి అలాంటి నిస్వార్థ సేవలు అందిస్తోంది.

తల్లితండ్రుల బాటలోనే తనయుడు : తండ్రి ఆశయ సాధనలో తనయుడు మంచూ ఫెర్రర్ పయనిస్తున్నారు. క్రీడాభివృద్ధికి విశేషంగా కృషి చేశారు. స్టేడియం లు నిర్మించారు. సాంస్కృతిక కార్యక్రమాలన్నింటినో నిర్వహించారు.

ప్రతిసారి విదేశీ విరాళాల నియంత్రణ చట్టం రెన్యువల్ చేసే సమయానికి ప్రభుత్వం చిక్కులు సృష్టిస్తోంది. ఎలాంటి అరామరికలు లేని సేవలందిస్తున్న ఆర్డిటికీ బ్రేకులు వేస్తే తద్వారా అనంత జిల్లా వాసులు నష్టపోతారు. తిరిగి నిరుద్యోగం తాండవిస్తోంది. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి అంధకారంలో వెళుతుంది.

కూటమి ప్రభుత్వం పునరాలోచించి విదేశీ విరాళాల చట్టం లోబడి పని చేస్తున్న సంస్థ యొక్క సేవలు యధాతతంగా కొనసాగించడానికి పునరుద్ధరణ అనుమతులను తక్షణమే చేపట్టాలని, కూటమి ప్రభుత్వం ఆర్ డి టి సంస్థ పేదలకు చేసిన మంచిని గుర్తించి తక్షణమే పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను బిజెపి మాజీ తాలూకా యువ మోర్చా అధ్యక్షులు, జిల్లా భారతీయ మద్దూర్ సంఘ్ ఉ పాధ్యక్షులు, మాజీ ఆర్డిటి ప్రధానోపాధ్యాయులు మాలపాటి శ్రీనివాసులు, జై కిసాన్ ఫౌండర్ నాగమల్లి ఓబులేషు డిమాండ్ చేశారు

## ఆర్డిటి సంస్థ కు నిధులు ఆపివేసి ఎస్సీ ఎస్టీల అభివృద్ధిని అడ్డుకోవడం తగదు



ఉరవకొండ, ఏప్రిల్ 27 ( అనంత ప్రభ)

ఉరవకొండ తాలూకా చాబాల గ్రామ సర్పంచ్ మల్లెల జగదీష్

అనంతపురం జిల్లాలో ప్రభుత్వానికి సమాంతరంగా పేద,బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కోసంహాఆర్డీటీ సంస్థ పనిచేస్తుందని అయితే సంస్థకు విదేశాల నుంచి వస్తున్న నిధులను కేంద్ర ప్రభుత్వం అడ్డుకోవడం బాధాకరమని వజ్రకరూరు మండలం చాబాల గ్రామ సర్పంచ్ మల్లెల జగదీష్ అన్నారు. ఆదివారం ఉరవకొండలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ

ఆర్డీటీ సంస్థ 1969 నుంచి కరువు పీడితమైన అనంతపురం జిల్లాలో బడుగు, బలహీన వర్గాలు, దళిత గిరిజనులకు తిండి, విద్య, వైద్యం, ఇళ్లు, ఆటల పోటీలు, క్రీడాకారులుగా, పిల్లల టాలెంట్ ను గుర్తించి వారి అభివృద్ధి కోసం శిక్షణలు, ఉన్నత విద్య, మహిళలు, వికలాంగుల అభివృద్ధికి ఎన్నో సేవలు చేస్తోందన్నారు. జిల్లాలో వివిధ ప్రాంతాలలోహా ఆసుపత్రులు ఏర్పాటు చేసి పేదలకు మెరుగైన వైద్యం అందిస్తోందన్నారు. అనంతపురం జిల్లాను కరువు నుంచి విముక్తి కలిగించడానికి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందన్నారు.

ఇలాంటి సంస్థకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎఫ్‌సిఆర్ఎ (ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్) రెన్యూవల్ చేయకుండా నిలిపివేయడమంటే పేదల అభివృద్ధిని అడ్డుకోవడమే అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక చొరవ తీసుకొని. ఆర్డీటీ ఎఫ్‌సిఆర్ఎను పునరుద్ధరించడానికిహాకేంద్రం ప్రభుత్వంతో చర్చలు జరపాలన్నారు. అనంతపురం జిల్లాలో ఆర్డిటి సేవలు నిలిచిపోతేహాఎస్సీ ఎస్టీహావర్గాల అభివృద్ధి ఆగిపోతుంది అన్నారు. అనంతపురం జిల్లాలో అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు విద్యార్థి సంఘాలు ప్రజా ప్రతినిధులు ఆర్టిటి సంస్థ మనుగడ కోసంహాకేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావడానికి కృషి చేయాలన్నారు




## ఆర్డిటి సంస్థ కు నిధులు ఆపివేసి ఎస్సీ ఎస్టీల అభివృద్ధిని అడ్డుకోవడం తగదు



ఉరవకొండ, ఏప్రిల్ 27 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లాలో ప్రభుత్వానికి సమాంతరంగా పేద,బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కోసంహాఆర్డీటీ సంస్థ పనిచేస్తుందని అయితే సంస్థకు విదేశాల నుంచి వస్తున్న నిధులను కేంద్ర ప్రభుత్వం అడ్డుకోవడం బాధాకరమ ఎమ్మార్పీఎస్ నాయకుడు రాజు అన్నారు. ఆదివారం ఉరవకొండలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ

ఆర్డీటీ సంస్థ 1969 నుంచి కరువు పీడితమైన అనంతపురం జిల్లాలో బడుగు, బలహీన వర్గాలు, దళిత గిరిజనులకు తిండి, విద్య, వైద్యం, ఇళ్లు, ఆటల పోటీలు, క్రీడాకారులుగా, పిల్లల టాలెంట్ ను గుర్తించి వారి అభివృద్ధి కోసం శిక్షణలు, ఉన్నత విద్య, మహిళలు, వికలాంగుల అభివృద్ధికి ఎన్నో సేవలు చేస్తోందన్నారు. జిల్లాలో వివిధ ప్రాంతాలలోహా ఆసుపత్రులు ఏర్పాటు చేసి పేదలకు మెరుగైన వైద్యం అందిస్తోందన్నారు. అనంతపురం జిల్లాను కరువు నుంచి విముక్తి కలిగించడానికి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందన్నారు.

ఇలాంటి సంస్థకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎఫ్‌సిఆర్ఎ (ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్) రెన్యూవల్ చేయకుండా నిలిపివేయడమంటే పేదల అభివృద్ధిని అడ్డుకోవడమే అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక చొరవ తీసుకొని. ఆర్డీటీ ఎఫ్‌సిఆర్ఎను పునరుద్ధరించడానికిహాకేంద్రం ప్రభుత్వంతో చర్చలు జరపాలన్నారు. అనంతపురం జిల్లాలో ఆర్డిటి సేవలు నిలిచిపోతేహాఎస్సీ ఎస్టీహావర్గాల అభివృద్ధి ఆగిపోతుంది అన్నారు. అనంతపురం జిల్లాలో అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు విద్యార్థి సంఘాలు ప్రజా ప్రతినిధులు ఆర్డిటి సంస్థ మనుగడ కోసంహాకేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావడానికి కృషి చేయాలన్నారు

## వాహనాల తనఖీలు విజిబుల్ పోలీసింగ్ ..



పుట్టపర్తి, ఏప్రిల్ 27 (అనంత ప్రభ)

విజిబుల్ పోలీసింగ్ కు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ శ్రీమతి వి.రత్న ఐపీఎస్ గారు ఆదేశించారు.

ఈరోజు సాయంత్రం జిల్లా ఎస్పీ గారి ఆదేశాలతో పోలీసులు విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు.విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా వాహనాలు తనిఖీ చేపట్టి రోడ్డు భద్రత పై అవగాహన చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు.

ద్విచక్రవాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు.

సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవ్ లకు దూరంగా ఉండాలన్నారు.

పరిమితికి మించి ప్రయాణీకులను ఆటోలలో తరలిస్తే చర్యలు తప్పవని సూచించారు.

రోడ్డు భద్రత నియమాల ఉల్లంఘనలపై పోలీసులు చర్యలు చేపట్టారు. జిల్లాలో ఎక్కడ కూడా పిడిఎఫ్ రైస్ అక్రమ రవాణా జరగకుండా తనిఖీలు చేపట్టాలన్నారు. జిల్లాలో ఎక్కడా కూడా అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ఎప్పటికప్పుడు పోలీసులు తనిఖీలు నిర్వహిస్తూ చర్యలు చేపట్టారు.

## నేడు రేపు సనప లో శ్రీ పెద్దమ్మ దేవర కార్యక్రమం



ఆత్మకూరు, ఏప్రిల్ 27 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండల పరిధిలోని సనప గ్రామంలో సోమ, మంగళ వారాల లో శ్రీ పెద్దమ్మ దేవర వైభవంగా నిర్వహించనన్నట్లు శ్రీ పెద్దమ్మ దేవర కార్యక్రమానికి గ్రామంలో పెద్దవారిని ఎంపిక చేసుకొనివారి సహాయ సహకారాలతో గ్రామ ప్రజల ఐక్యతతో దేవర నిర్వహించాలని నిర్ణయించినట్లు గ్రామస్తులు తెలియజేశారు. మూడున్నర దశాబ్దల కాలం తర్వాత శ్రీ పెద్దమ్మ దేవర జరుపుకుంటున్నామని శ్రీ పెద్దమ్మ దేవర గ్రామ ఐక్యతకు చిహ్నమని గ్రామ సర్పంచ్ గౌతమి పేర్కొన్నారు. దేవర కోసం గ్రామ ప్రజలంతా తమ బంధుమిత్రులను ఆహ్వానించారని, ఈ దేవరలో ఎలాంటి అసౌకర్యాలు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ హేమంత్ కుమార్ సీసీ కెమెరాలను, డ్రోన్లు, స్పెషల్ టీమ్స్, 100 మంది పోలీస్ సిబ్బందితో గట్టి బందోబస్తును పర్యవేక్షిస్తున్నారు. దేవరకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివస్తున్న సమాచారం మేరకు సనపలో మూడు చోట్ల పార్కింగ్ స్థలాలను కూడా ఏర్పాటు చేశామని ఒక్కొక్క చోట దాదాపు 2000 ద్విచక్ర వాహనాలు నిలుపవచ్చునన్నారు. అనంతపురం నుంచి వచ్చే వారికి ఒక చోట , తోపుదుర్తి వైపు నుంచి వచ్చే వారికి ఒకచోట, వేపచెర్ల వైపు నుంచి వచ్చే వారికి ఒకచోట పార్కింగ్ స్థలం నిర్ణయించామన్నారు. దేవరకు వచ్చే వారంతా నిర్ణీత పార్కింగ్ స్థలంలోనే తమ వాహనాలు నిలపాలని గ్రామంలోకి ఎవరి వాహనాలకు అనుమతి లేదని ఈ విషయంలో అందరూ సహకరించాలని సిఐ పేర్కొన్నారు. అదేవిధంగా ఇటుకలపల్లి ఎస్సై విజయ్ కుమార్ మరి కొంతమంది ఉన్నతాధికారులు రక్షణ ఏర్పాట్లు పర్యవేక్షిస్తారన్నారు

## పార్టీ బలోపేతంకు కృషి చేయండి
## వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి



అనంతపురం, ఏప్రిల్ 27 ( అనంత ప్రభ)

వైయస్సార్ సీపీ లో కష్టపడుతున్న ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తామని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం నగర కార్యదర్శులుగా నియమితులైన అల్తాఫ్,రాజీవ్ కాలనీ కి చెందిన దూదేకుల రహీం లు వైయ-స్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వైయ-స్సార్ సీపీ కార్యకర్తల పై కక్ష్యపూరితంగా వ్యవహరిస్తున్నారని, కూటమి నేతలు సాగిస్తున్న అరాచక పాలనను గురించి ప్రజల్లోకి తీసుకెళ్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని చెప్పారు. పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికి గుర్తుంపు తప్పకుండా ఉంటుందన్నారు. కార్యక్రమంలోరాజీవ్ కాలనీ చెందిన వై.ఎస్.ఆర్.పార్టీ నాయకులు మాజీ పంచాయతీ సర్పంచ్ దూదేకుల హుస్సేన్ తమ మిత్ర బృదాం పలువురుమహిళలు నాయకులు పాల్గొన్నారు

## పయ్యావుల బ్రదర్స్ ఆశీస్సులతో
## ఎంఎంహళ్లి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్



కూడేరు, ఏప్రిల్ 27 (అనంత ప్రభ)

కూడేరు మండల పరిధిలోని ఎంఎం హళ్లి గ్రామం నందు పయ్యావుల బ్రదర్స్ ఆశీస్సులతో తెలుగు యువత ఆధ్వర్యంలో మండల స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ పోటీల్లో భాగంగా టీడీపీ నాయకులు ఆదివారం మ్యాచ్ ముగింపు కార్యక్రమానికి హాజరై బహు-మతులు ప్రధానం చేశారు. ఫైనల్ మ్యాచ్ లో ఎం ఎం హళ్లి, ఉరవకొండ టీమ్ ఆడగా ఉరవకొండ టీమ్ గెలిచింది. మ్యాచ్ చూడడానికి జనాలు భారీగా రావడంతో డీలర్ల సంఘం అధ్యక్షులు రాజు అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామం లో ప్రతియేటా ఆటల పోటీలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో సంప్రదాయాలకు అనుగుణంగా ఆటలపోటీలను ఏర్పాటు చేయటం మాకు గర్వకారణమన్నారు. .గెలుపు ఓటమిలతో సంబంధం లేకుండా స్నేహ పూర్వకంగా పోటీల్లో పాల్గొని క్రీడాకారులు బాగా రాణించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీలర్ల సంఘం అధ్యక్షులు పూజారి రాజు, వాల్మీకి సంఘం అధ్యక్షుడు సంగప్ప, జయపురం మాజీ డీలర్ పరంధామ, జి వన్నూరుస్వామి, పి అక్కులన్న, అఖిల్, కొండా,బ్రహ్మయ్య, ఎంపీ అక్కులప్ప,ఏటీఎమ్ అక్కులప్ప, పోతులూరి తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 28 తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం

పుట్టపర్తి, ఏప్రిల్ 27 (అనంత ప్రభ)

ఈనెల 28 వ తేదీన సోమవారం పుట్టపర్తి కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో (వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని) వేళలు మార్పు చేయడం జరుగుతూ ఉంది 28.4.25 తేదీన ఉదయం 9 .30గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలని సూచించారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## బహుజన లాయర్స్ ఫోరం రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం




అనంతపురం, ఏప్రిల్ 27 ( అనంత ప్రభ)

గుంటూరు జిల్లా చీరాల బీచ్ లో బహుజన లాయర్స్ ఫోరం రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం ఈ సమావేశానికి బహుజన లాయర్స్ వరం రాష్ట్ర అధ్యక్షులు బి నారాయణప్ప గారు అధ్యక్షత వహించగా దాదాపుగా 13 జిల్లాల నుంచి బహుజన లాయర్స్ హాజరై తమ అభిప్రాయాల్ని తెలియజేస్తూ మన రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లా ప్రధాన కోర్టు ప్రాంగణం నందు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ స్థాపన కొరకు ప్రయత్నం చేయాలని ఆ దిశగా ప్రతి బహుజన లాయర్లు సహకరించాలని తీర్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డిస్ట్రిక్ట్ జడ్జ్ గురప్ప గారు హై హైకోర్టు న్యాయవాదులు బక్క పరంజ్యోతి గారు ప్రసన్న మేడం గారు వివిధ జిల్లాల నుంచి వచ్చిన బహుజన న్యాయవాదులు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయడం జరిగింది

## లక్ష్మీనారాయణ హత్య ఘటనపై అత్యున్నత విచారణ జరిపించాలి



అనంతపురం, ఏప్రిల్ 27 ( అనంత ప్రభ)

ఆలూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చిప్పగిరి లక్ష్మీనారాయణ గారి హత్య తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. లారితో ఢీ కొట్టి,వేట కొడవళ్ళతో నరికి చంపడం అంటే రాష్ట్రంలో శాంతి భద్రతలు ఎంత దారుణంగా ఉన్నాయో అర్థం అవుతుంది. ఈ ఘటనపై పోలీసు శాఖ అత్యున్నత విచారణ జరిపించాలి. నిందితులకు కఠిన శిక్ష పడేలా చూడాలి. లక్ష్మీ నారాయణ గారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్న. కాంగ్రెస్ పార్టీ ఆ కుటుంబానికి అండగా ఉంటుంది. వై మధుసూదన్ రెడ్డి,అనంతపురం జిల్లా డిసిసి అధ్యక్షులు ఉరవకొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్

## డబుల్ ఇంజన్ సర్కార్లో రోజుకో డబుల్ మర్డర్లా?



ఉరవకొండ, ఏప్రిల్ 27 ( అనంత ప్రభ)

రాష్ట్రంలో శాంతి భద్రతలు తీవ్రంగా లోపించాయి. డబుల్ ఇంజన్ సర్కార్లో రోజుకో డబ్బులు మర్డర్ అన్నచందంగా మారిందని

వై మధుసూదన్ రెడ్డి అనంతపురం జిల్లా డిసిసి అధ్యక్షులు, బ్యాళ్ళ ప్రసాద్ విడుదల చేసిన ఓ సంయుక్త ప్రకటనలో ఆరోపించారు. కర్నూలు జిల్లా గుంతకల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త చిప్పగిరి లక్ష్మీనారాయణను దారుణంగా హత్య చేయడం పట్ల. దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. హత్యోదంతాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు..ఆయన ప్రయాణిస్తున్న కారును టిప్పర్ తో ఢీ కొట్టి.దారుణంగా హతమార్చడం హేయమైన చర్య.అని వారు అభివర్ణించారు.ఇది పిరికి పందుల దశ్చర్యలకు పరాకాష్టఅని పేర్కొన్నారు. ఈ ఘాతుకానికి పాల్పడిన దుండగులను వెంటనే అరెస్ట్ చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుంది. డబల్ ఇంజన్ సర్కార్ ప్రభుత్వంలో.రోజు కొక డబుల్ మర్డర్ జరుగుతుందని. రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉన్నాయా అని మధు సూదన్ రెడ్డి, బ్యాళ్ల ప్రసాద్ విడుదల చేసిన సంయుక్త ప్రకటన లో తెలిపారు..

## మే 4 న మాదిగ ఎమ్మెల్యేల ఆత్మీయ అభినందన సభ



ఉరవకొండ, ఏప్రిల్ 27 (అనంతప్రభ).

మే 4 న మాదిగ ఉద్యోగుల సమాఖ్య (ఎం ఈ ఎఫ్) ఆధ్వర్యంలో అనంతపురంలోని మాసినేని గ్రాండ్ ఫంక్షన్ హాల్ లో జరగనున్న " మాదిగ ఎమ్మెల్యేల ఆత్మీయ అభినందన సభ " కు హాజరై విజయవంతం చేయాలని జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి మాదిగ ఉద్యోగులను సమీకరించడానికి ఉరవకొండలో జిల్లా గౌరవ సలహాదారుడు సాకే భాస్కర్ ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ పాల్గొని మాట్లాడుతూ.. మాదిగ సామాజిక వర్గానికి చెందిన మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు , శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ , కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి నంది కొట్కూర్ ఎమ్మెల్యే గిత్తా జయసూర్య గారు తొలిసారిగా ఎమ్మెల్యేలు అయిన సందర్భంగా వారిని అభినందిస్తూ సన్మానించడం జరుగుతుందని అన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు మాదిగలకిచ్చిన హామీ నెరవేర్చడంలో భాగంగా ఎస్సీ వర్గీకరణ అమలుకోసం ఆర్డినెన్స్ జారీ చేసినందుకు సీఎం గారికి, ఎన్డీఏ కూటమి పెద్దలకు ధన్యవాదములు తెలిపారు. రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ రవిశంకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హనుమంత రావు, జిల్లా అధ్యక్షులు మన్నెపాకుల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ కుమార్, అనంతపురం నగర అధ్యక్షులు మీసాల నాగభూషణ, ఉరవకొండ ఎం ఈ ఎఫ్ నేతలు మీనుగ భాస్కర్, వంశీ, రామకృష్ణ, అశోక్, ఆదినారాయణ, ఓబులేసు, ప్రసాద్ బాబు, వన్నప్ప, లాల్ ప్రసాద్, దేవిడ్ , రాజు ఆది, సంపత్ కుమార్, ఓబన్న తదితరులు పాల్గొన్నారు.

## రౌడీషీటర్లు, పాత కేసుల్లో నిందితులుకు పోలీసులు కౌన్సిలింగ్...



పుట్టపర్తి, ఏప్రిల్ 27 (అనంత ప్రభ)

జిల్లా ఎస్పీ శ్రీమతి వి.రత్న ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు..

ఈరోజు జిల్లావ్యాప్తంగా అన్ని సబ్ డివిజన్ లలో నీ పోలీస్ స్టేషన్లలో రౌడీ షీటర్లు, పాత కేసులో ఉన్న నిందితులకు పోలీసు అధికారులుకౌన్సిలింగ్ నిర్వహించారు. మీ ప్రవర్తనపై నిరంతరం పోలీసుల నిఘా ఉంటుందని ఏలాంటి గొడవలకు వెళ్లిన సమస్యలు సృష్టించిన ప్రేరేపించినా కారణమైనా వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

సత్ప్రవర్తనతో నడుచుకొని ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని సూచించారు.

## వాల్మీకిజిల్లా కార్యదర్శిగా తిప్పయ్య నియామకం



ఉరవకొండ, ఏప్రిల్ 26 (అనంత ప్రభ)

ఉరవకొండ మండలం ఆమిద్యాల గ్రామానికి చెందిన తిప్పయ్యను జిల్లా వాల్మీకి సంఘం కార్యదర్శిగా నియమించారు. జిల్లా వాల్మీకి సంఘం జిల్లా కార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నూతన కార్యదర్శి తిప్పయ్య మాట్లాడుతూ వాల్మీకి సంఘాన్ని బలోపేతానికి తన వంతు కృషి చేసాన్నన్నారు. తను నియమించిన వాల్మీకి సంఘం జిల్లా నాయకులు అధ్యక్షుడు ప్రభాకర్ ,ఉపాధ్యక్షుడు మహేష్ కుమార్ ,కార్యదర్శి శ్రీనివాసరావు ఆర్గనైజింగ్ సెక్రటరీ సతీష్ కుమార్, వీరందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి మంగళవారం రోజున విశేష పూజ కార్యక్రమం



ఆత్మకూరు, ఏప్రిల్ 27 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా ఆత్మకూరు మండలం పంపునూరు గ్రామంలో భక్తుల కోరికలు తీర్చే కొంగు బంగారం గా వెలసినటువంటి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి మంగళవారం సంధర్భంగా స్వామి వారికి పాలాభిషేకం, పంచామృత అభిషేకం , అలంకరణ,ఆకుపూజ ,అర్చన, పల్లకి సేవ,మహానైవేద్యం , మహా మంగళహారతి నిర్వహించడమైనది భక్తులు స్వామివారి అభిషేకం నందు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

## మహిళా అదృశ్యం



ఉరవకొండ, ఏప్రిల్ 27 (అనంత ప్రభ)

మండలంలోని వీరాపురం గ్రామానికి చెందిన కొట్టం. శాంతమ్మ అనే మహిళ గత మూడు రోజులుగా కనిపించకుండా అదృష్టమైంది.ఉరవకొండకు పోతానని ఇంటిలో చెప్పి పోయిందని ఆ రోజు నుంచి ఇప్పటివరకు చుట్టుపక్కల మండలాలు, గ్రామాల్లో, గాలించిన ఎక్కడ కనిపించడం లేదని బంధువులు విలేకరులకు తెలిపారు. ఈ ఫోటోలో ఉన్న మహిళ ఎక్కడైనా కనిపిస్తే 6281525375 అనే ఫోన్ నెంబర్ కు సమాచారం ఇవ్వాలన్నారు.







## కోడిగుడ్డు జుట్టుకు రాసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు

గుడ్డు సులభంగా పొందగలిగే ఆహారం ఇది మీ జుట్టు సమస్యను అధిగమించడానికి మంచి పరిష్కారం. జుట్టుకు కోడిగుడ్డు రాసుకోవడం వల్ల జుట్టు రాలిపోకుండా నిరోధించడమే కాకుండా మీ జుట్టుకి కావసిన అనేక పోషక విలువలు అందిస్తుంది. ముఖ్యంగా పోషకాలు, బయోటిన్ మరియు బి-కాంప్లెక్స్ విటమిన్లు కోడి గుడ్డు లో లభిస్తాయి ఇవి మీ జుట్టును మూలాల నుండి బలోపేతం చేసి కొత్త జుట్టును పరగడానికి సహాయపడుతుంది మరుయు జుట్టును ఒత్తుగా చేస్తుంది.

కోడిగుడ్డు జుట్టుకు రాసుకోవడం వలన కలిగే ప్రయోజనాలు

కొన్నిసార్లు జుట్టు మధ్యలో విరిగిపోతుంది తెగిపోతూ ఉంటుంది. ఈ కారణంగా జుట్టు పెరగడం ఆగిపోతుంది. ఈ పరిస్థితిలో కోడి గుడ్డు లో ఉండే పచ్చసొన జుట్టుని దృఢంగా చేయడానికి సమర్థవంతంగా పనిచేస్తుంది ఎందుకంటే గుడ్డు పచ్చసొనలో ఉన్న లుటిన్ జుట్టును దృడంగా చేసి జుట్టు తెగిపోకుండా కాపాడుతుంది.

జుట్టు ప్రకసవంతగా చెస్తుంది

జుట్టు పెద్దదిగా దట్టంగా మరియు బలంగా ఉంటే సరిపోదు జుట్టు ఒత్తుగా దృఢంగా ఉండటంతోపాటు జుట్టు తేమగా ప్రకాశవంతంగా కలిగి ఉండటం కూడా అవసరం. జుట్టులో మెరిసే కారణంగా జుట్టు ఆకర్షణగా అందంగా కనిపిస్తుంది. దీని కోసం మీరు తరచూ బ్యూటీ పార్లర్ లేదా సెలూన్‌కి వెళ్లి వివిధ ఉత్పత్తులకు డబ్బు ఖర్చు చేస్తారు కానీ దాని ప్రభావం కొన్ని రోజులు మాత్రమే ఉంటుంది. అదే సమయంలో జుట్టుకి రసాయనాలు వాడడం ద్వారా జుట్టు సహజ ప్రకాశాన్ని కోల్పోతుంది. ఈ సందర్భంలో జుట్టుకి కోడిగుడ్డు రాసుకోవడం వల్ల ఈ సమస్యను సహజంగానే చాలావరకు పరిష్కరించుకోవచ్చు. కోడి గుడ్డు తెల్ల సోనలో ఉండే ప్రోటీన్ మీ జుట్టును పోషించి ఆరోగ్యకరమైన షైన్‌ని ఇస్తుంది.

జుట్టు రాలడాన్ని నివారిస్తుంది

జుట్టుకు 70 శాతం ప్రోటీన్ అవసరమని . ఈ సందర్భంలో గుడ్లలోని ప్రోటీన్ మీ జుట్టుకు జరిగిన నష్టాన్ని భర్తీ చేస్తుంది. ఇది మీ జుట్టు నిర్మాణంలో దెబ్బతిన్న కెరాటిన్ నయం చేసి జుట్టు రాలడాన్ని నివారిస్తుంది

గుడ్డు తెల సోన



కోడి గుడ్డు లో ఉన్న తెల్ల సోనలో ప్రోటీన్ పుష్కలంగా ఉంటుంది. ఇందులో నియాసిన్, రిబోఫ్లేవిన్, మెగ్నీషియం, పొటాషియం మరియు సోడియం వంటి ఖనిజాలు ఉంటాయి ఇవి జుట్టు పెరగడానికి సహాయపడతాయి. జిడ్డుగల జుట్టు ఉన్నవారు కోడి గుడ్డు లో ఉన్న తెల్లసొన మాత్రమే వాడాలి ఎందుకంటే ఇది మీ జుట్టు చర్మంపై ఉండే జిడ్డు ఉత్పత్తిని నియంత్రించడానికి సహాయపడుతుంది.

గుడ్డు-పచ్చసొన

గుడ్డు పచ్చసొన కూడా ప్రోటీన్ అధికంగా ఉంటుంది (తెలుపు కంటే తక్కువ). బి-కాంప్లెక్స్ విటమిన్లు మరియు ఫోలిక్ ఆమ్లం యొక్క గొప్ప మూలం. గుడ్డు పచ్చసొనలో ఉన్న కొవ్వు జుట్టును బాగా కండిషన్ చేస్తుంది. పొడి మరియు ఎక్కువ తేమ లేని జుట్టు ఉన్నవారు కోడిగుడ్డు పచ్చసొన వాడాలి.

మొత్తం గుడ్డు

పచ్చసొన మరియు తెల్లసొనలో రెండూ ప్రోటీన్ యొక్క మంచి మూలం అయినప్పటికీ, గుడ్డు తెలుపు మరింత పోషకమైనది. మీరు మొత్తం గుడ్లను ఉపయోగిస్తే, మీరు పచ్చసొన మరియు గుడ్డు యొక్క రెండింటి ప్రయోజనాన్ని పొందుతారు. సాధారణ మరియు మిశ్రమ జుట్టు ఉన్న మహిళలకు మొత్తం గుడ్ల వాడితే మంచిది.

## త్రిఫల చూర్ణం తీసుకుంటే అందం, ఆరోగ్యం- దాన్ని ఎలా తీసుకోవాలంటే?

అజీర్తి సమస్యలు వేధిస్తున్నాయా? రాత్రి నిద్ర తర్వాత జుట్టు రాలిపోవడం జరుగుతుందా? మొహం మీద ఎప్పుడు మొటిమలు వస్తూ ఇబ్బంది పెడుతున్నాయా? కావిటీస్ తో బాధపడుతున్నారా? అధిక బరువు కూడా వేధిస్తుందా? ఈ సమస్యలన్నింటికి ఒక్కటే పరిష్కారం. అదే ఆయుర్వేదంలోని త్రిఫల చూర్ణం. ఎన్నో ప్రయోజనాలు కలిగిన గొప్ప మూలికల పదార్థం. జీర్ణకోశ సమస్యల దగ్గర నుంచి దంతాలు పుచ్చిపోకుండా కాపాడే వరకు ఇది అన్ని విధాలుగా ఉపయోగపడుతుంది. వ్యాధులని తగ్గించి దీర్ఘాయువుని పెంచేందుకు దీన్ని తీసుకోవచ్చని ఆయుర్వేద నిపుణులు సూచిస్తున్నారు.

### త్రిఫల అంటే ఏంటి?

అమలాకి, బిభితాకి, హరితకి అనే మూడు ఆయుర్వేద మూలికల పొడి ఈ త్రిఫల చూర్ణం. ఆయుర్వేదం ప్రకారం వాటా, పిత, కఫ దోషాలని ఇది సమతుల్యం చేస్తుంది. శక్తివంతంగా అనారోగ్యాలు లేకుండా చురుకైన జీవితాన్ని గడిపేందుకు త్రిఫల చూర్ణం సహాయపడుతుంది. అమలాకి అంటే ఉసిరి. కాలేయ పనితీరుని నియంత్రిస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లతో నిండి ఉంటుంది. బిభితాకి కఫ దోషాన్ని సమతుల్యం చేస్తుంది. పెద్ద పేగుని శుభ్రపరుస్తుంది. శ్వాసకోశ వ్యవస్థని కాపాడుతుంది. హరితకిలో యాంటీ మైక్రోబయల్ లక్షణాలు ఉన్నాయి. జీర్ణవ్యవస్థని మెరుగుపరచడానికి సహాయపడతాయి.

### ఎలా తీసుకోవాలి?

త్రిఫల పొడి, క్యాప్సూల్, ద్రవ రూపంలో లభిస్తుంది. ఏది ఎంచుకున్నా మంచిదే. మౌత్ వాష్, చర్మ సంరక్షణ లేదా జుట్టు సంరక్షణ కోసం ఉపయోగించాలని అనుకుంటే దాన్ని పొడి రూపంలో తీసుకోవాలి. రుచి నచ్చకపోతే క్యాప్సూల్స్ గా తీసుకోవచ్చు. దీని వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు..

వ్యర్థాలని తొలగిస్తుంది: పేగుల్లోని విష వ్యర్థాలని తొలగించడంలో సహాయపడుతుంది. జీర్ణక్రియని మెరుగుపరుస్తుంది. రోజంతా శక్తి పుష్కలంగా ఉంటుంది. పెద్ద పేగు శుభ్రపడటం వల్ల అధిక బరువు తగ్గించేందుకు సహాయపడుతుంది.



గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది: త్రిఫల చూర్ణం తీసుకోవడం వల్ల శరీరంలోని హానికరమైన చెడు కొలెస్ట్రాల్ స్థాయిలని తగ్గిస్తుంది. ధమనుల్లో ఫలకం ఏర్పడకుండా అడ్డుకుంటుంది. అధిక రక్తపోటుని తగ్గించి గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఊబకాయం, మధుమేహం వల్ల కలిగే గుండె సమస్యల నుంచి రక్షిస్తుంది.

కంటికి మేలు: కంటి శుక్లం, దృష్టి లోపం, గ్లకోమా వంటి వ్యాధులను నివారించడంలో సహాయపడుతుంది. త్రిఫల చూర్ణాన్ని రోజూ తీసుకోవడం వల్ల కంటి చూపు మెరుగుపడుతుంది.

రోగనిరోధక శక్తిని పెంచుతుంది: యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి, టానిన్లు, ఫినాల్స్, పాలీఫెనాల్స్, ఫైటో కెమికల్స్ తో పాటు ఇతర పోషకాలు అధికంగా ఉన్నాయి. యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉండటం వల్ల జలుబు, దగ్గు, సాధారణ ఇన్ఫెక్షన్లు, అలర్జీలని నయం చేసేందుకు సహాయపడుతుంది. తెల్ల రక్తకణాల స్థాయిని పెంచుతుంది.

ఐబీఎస్ కి చికిత్స: ఇరిటేటబుల్ బవెల్ సింద్రోమ్(ఐబీఎస్) చికిత్సకి కొన్ని సందర్భాల్లో ఉపయోగపడుతుంది. మలబద్ధకం సమస్య ఉంటే దీన్ని తీసుకోవచ్చు. ఒకవేళ అతిసారం ఇబ్బంది పెడుతుంటే మాత్రం ఈ చూర్ణం తీసుకోకపోవడమే ఉత్తమం.

దంత సమస్యకి నివారిణి: యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు కలిగిన త్రిఫల చూర్ణం తీసుకోవడం వల్ల దంతాలు పుచ్చిపోకుండా కాపాడుతుంది. చిగురు వాపుని తగ్గిస్తుంది. దీని మౌత్ వాష్ గా తీసుకుంటే నోటి ఇన్ఫెక్షన్స్ ని నివారిస్తుంది.

జుట్టు పెంచుతుంది: జుట్టు ఆరోగ్యానికి ఇది చాలా చక్కగా ఉపయోగపడుతుంది. ఈ చూర్ణాన్ని కొబ్బరి నూనెతో కలిపి తలకు, జుట్టుకి బాగా పట్టించాలి. ఒక గంట తర్వాత తేలికపాటి షాంపుతో శుభ్రం చేసుకోవాలి. వారానికి రెండు సార్లు ఈ రెమిడీని ప్రయత్నిస్తే మీరు మంచి ఫలితాలు చూస్తారు.

## మొఘల్ చక్రవర్తులకు ఎండు అల్లం అంటే ఎందుకంత ప్రేమ?




ఎండు అల్లాన్ని మొఘల్ చక్రవర్తులు సౌంత్ లేదా సోంత్ అని పిలుస్తారు. ఇప్పటికీ చాలా రాష్ట్రాల్లోని ప్రజలు దీన్ని అలానే పిలుస్తారు. భారతీయ సుగంధ ద్రవ్యాల్లో ఇది కూడా ఒకటి. మొఘలులకు ఎండు అల్లం అంటే ఎంతో ఇష్టం. వండిన ప్రతి వంటకంలోనూ దీన్ని వేసి వండాల్సిందే. ఇది చైనాలో పుట్టిందని చెబుతారు, కానీ కొంతమంది దీని పుట్టిల్లు భారత దేశమే అంటారు. ఎండు అల్లం వాడడం అనేది ఐదు వేల సంవత్సరాల నుంచి ప్రారంభమైందని చరిత్రకారులు చెబుతారు. క్రీస్తుపూర్వం ఏడు – ఎనిమిది శతాబ్దాలలో రచించిన ఆయుర్వేద గ్రంథం 'చరక సంహితం'లో 'హరిద్వర్గ' అధ్యాయంలో ఈ సోంత్ ప్రస్తావన ఉంది. చైనా నుండి భారతదేశానికి వచ్చిన బౌద్ధ సన్యాసి షాహియాన్ తన పుస్తకంలో కూడా అల్లం గురించి వివరిస్తూ చైనా, భారత దేశంలో దాని సాగు గురించి రచించాడు. ఈ రెండు దేశాల వల్లే అల్లం ప్రపంచ దేశాలన్నింటికీ వ్యాప్తి చెందింది. ఇప్పుడు భారతదేశం అల్లం ఉత్పత్తిలో అగ్రగామిగా ఉంది. అమెరికా, సౌదీ అరేబియా వంటి దేశాలకు మన దేశం నుంచే ఎగుమతి అవుతోంది అల్లం.మొఘల్ చక్రవర్తులు మన దేశాన్ని పరిపాలించిన కాలంలో అక్బర్ చక్రవర్తి ఆగ్రాలో అల్లాన్ని అధికంగా పండించేలా చేశారు. అలాగే అక్కడి నుంచి లాహోర్‌కు కూడా రవాణా చేసేవారు. ఎండు అల్లానికి పెద్ద మార్కెట్ అప్పట్లో లాహోర్లో ఉండేదని చెబుతారు.

### ఆయుర్వేదంలో ముఖ్య పాత్ర




ఆయుర్వేదంలో పొడి అల్లానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. దీన్ని చాలా ఔషధాలలో ఉపయోగిస్తారు. పొడి రూపంలో, కషాయం రూపంలో, మాత్రల రూపంలో, లేహ్యం రూపంలో కొన్ని సంవత్సరాలుగా ఆయుర్వేదంలో దీన్ని ఉపయోగిస్తున్నారు. ఆయుర్వేద గ్రంథం చెబుతున్న ప్రకారం ఎండు అల్లం పొడి గుండెకు మేలు చేస్తుంది. రక్తస్రావాన్ని నివారిస్తుంది. క్యాన్సర్ నిరోధకంగా కూడా పనిచేస్తుంది. ఆహారంపై ఆసక్తి కలిగేలా చేస్తుంది. అందుకే ఎండు అల్లాన్ని రోజూ ఉపయోగించమని సూచిస్తుంది ఆయుర్వేదం.

### ఎండు అల్లంతో ఇంటి చిట్కాలు



1. కడుపులో మంటగా ఉన్నప్పుడు అల్లం పొడిని కాస్త గోరువెచ్చని నీటిలో కలుపుకుని తాగితే వెంటనే ఆ సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది.
2. గొంతు నొప్పి లేదా తలనొప్పి చికిత్స కోసం కూడా దీన్ని ఉపయోగించవచ్చు. ఎండు అల్లం పొడిని పేస్టులా తయారు చేసి తల పైన అప్లై చేసుకున్నా, గొంతు పైన అప్లై చేసుకున్నా నొప్పి తగ్గుతుంది.
3. జలుబు నుండి వెంటనే ఉపశమనం కలగాలంటే ఎండు అల్లం పొడిలో కాస్త బెల్లం కలిపి భోజనం చేశాక తినాలి.
4. బరువు తగ్గాలనుకునే వారికి కూడా పొడి అల్లం చాలా మేలు చేస్తుంది. దీనిలో థర్మోజనిక్ ఏజెంట్లు అంటే వేడిని పెంచే పదార్థాలు ఉంటాయి. ఈ అల్లం పొడి శరీరంలోని కొవ్వుని కాల్చి బరువు తగ్గడానికి సాయం పడుతుంది.